# 9

# శ్రద్ధ చూపిన వ్యక్తి

## (2 రాజులు 6:1-7)

ఒక కథ ఎంత పెద్దదిగావుందో దాన్నిబట్టి రచయితలు దాని వర్గీకరణను చేస్తారు. కొన్ని కొన్ని కథలు చిన్నవైతే సంక్షిప్త కథలు, పెద్ద కథలు అంటూ పేర్లుపెడతారు. ఈ కథకూడ ఆ స్థాయికి చెందినదే. అది ఎలీషాను గురించినదే. యిదంతా ఉన్నతస్థాయి ప్రభుత్వ అధికారులతో సంప్రదింపుల గురించిన విషయాలతో నిండి ఉంది. యింతకు ముందున్న పాఠ్యాంశాలతో ఇది సరితూగుతున్నది కావున మనం వాటి వరుసలో దీన్ని చివరిలో పెట్టాలని నిశ్చయించాను. అందువల్ల గతపాఠాన్ని "పంచుకున్న వ్యక్తి" అని ఈ పాఠాన్ని "శ్రద్ధ చూపిన వ్యక్తి" అని నామకరణం చేశాను కూడ.

యిది చాలా చిన్నది, అంత "ప్రత్యేకతకలది" కాదు. దీన్ని ఎలీషాకు చెప్పిన కథలన్నింటిలో "బహు స్వల్పమైంది" అంటారు.[1] ఎలీషా జీవితం మీద వ్రాసిన అనేక వ్యాఖ్యానాలు ఈ అంశం విషయం అంతగా పట్టించుకోలేదు లేదా ఒకటో రెండో మాటలతో సర్దిపుచ్చారు. ఏమైనప్పటికి బర్టన్ కాఫ్మ్యాన్ గారు ఎలా స్పందిస్తున్నారంటే, "ఆ గొప్ప ప్రవక్తయైన ఎలీషా చేసిన అద్భుతాల్లోకెల్లా గొప్ప అద్భుతం అంటాడు. ఎందువల్ల? బీదల పాట్లను గురించి దేవుడెంత బాధ్యతగల్గియున్నాడో అన్నదాని గురించి అది నొక్కి వక్కాణిస్తున్నందువల్ల."[2]

### అది అప్పట్లో "అల్పమైన" సమస్య

**మానవుడేమి చేయగలడు**

మన కథ ప్రారంభమైయ్యే సరికి ఎలీషా కొంతమంది "ప్రవక్తల శిష్యుల" దగ్గర యెరికోలోని పాఠశాలలో ఉన్నాడు (2:5 చూడు), అది యొర్దాను తీరంలోవున్నది (6:2 చూడు). ఎలీషా యొక్క సేవ ఎంతగా అభివృద్ధి చెందిందంటే విద్యార్థులంతా వారి వారి అవసరాలన్ని పూర్తిగా పొందుచున్నారు. "అంతట ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి – ఇదిగో నీయొద్ద మాకున్న స్థలము ఇరుకుగానున్నది" (6:1). వివాహమైనవాళ్ళకి వేరేవేరే నివాస ఏర్పాట్లున్నాయి (4:1–7 చూడు), అయితే, పెళ్ళి కాని కుర్రాళ్ళంతా కలసివుండేవారు – కాని వీళ్ళంతా సమావేశమవడానికి ఒక పెద్ద హాలు, భోజనానికి అందరికి ఒకే డైనింగ్ హాల్ ఉండేవి (4:38–44). కాని అది చాలా చిన్నదైనందువల్ల వారికి సరిపోవడంలేదు కాని అవకాశముంటే ఆ సమస్య వెంటనే సరికావాలి.

ప్రవక్త శిష్యులకు పెద్ద హాలు కట్టించుకోడానికి ప్రత్యేక ఫండ్ (డబ్బు) ఏమి లేదు. మరి ఈ సమస్య పరిష్కారమయ్యేదెలా? యిక వాళ్ళే స్వంతగా శ్రమ ఓర్చి నిర్మించుకోవాలి. వారు ఎలీషాతో యిలా అన్నారు, "నీ సెలవైతే మేము యొర్దాను నదికి పోయి తలాయొక మ్రాను అచ్చటనుండి తెచ్చుకొని మరియొక నివాసము కట్టుకొందుమని మనవి చేయగా" (2ఏ

వచనం). పూర్వకాలము రచయితలు వ్రాసిన దానిని బట్టి చూస్తే యొర్దాను తీర ప్రాంతములో కావలసినన్ని చెట్లును ముఖ్యంగా బూరగ చెట్లు, గట్టి గట్టి కొయ్య మ్రానులు, చింతచెట్లు కావలసినన్ని దొరుకుతాయి.[3] వీరు సేవకు సమర్పించుకొన్న మాత్రాన శ్రమ ఓర్చిసొంతగా నిర్మించుకోగల సామర్థ్యం గలవారని ఊహించుకో లేదు. ఆ ప్రాంతములో ఉన్న ఆరాధనా మందిరాలు వాస్తవానికి ఎవరికి వారు నిర్మించుకున్నవే.

ఎలీషా "వెళ్ళండి" అని అన్నాడు (2బి వచనం). అయితే ఒక విద్యార్థి, నీవు మాతో రానిదే మేము వెళ్ళము "ఒకడు – దయచేసి నీ దాసులమైన మాతోకూడ నీవు రావలెనని కోరగా" (3ఎ వచనం). ఈ మాట ఎంతో గౌరవాభిమానాలు ఉన్నట్టుగా తెల్పుతున్నాయి. (కొన్నిసార్లు వాళ్ళ టీచర్లు వాళ్ళ చుట్టూ ఉండడానికి విద్యార్థులకు ఇష్టం *ఉండదు.*) ప్రవక్త యిలా జవాబు యిచ్చాడు, "నేను వస్తాను" అంటూ "అతను వెళ్ళాడు" (3బి, 4ఎ వచనాలు).

వారు యొర్దానుకు రావడంతోనే "మ్రానులు నరకడం" ప్రారంభించారు (4బి వచనం). తద్వారా ఒక పెద్ద భవనాన్ని చెక్కలతో ఆ నది తీరాన నిర్మించుకోవడం ప్రారంభించారు. ఎలీషా కూడ వాళ్ళతో కలసి పనిచేసి ఉంటాడు. గతంలో వ్యవసాయదారుల మధ్య సువార్త సేవ చేయడానికి బోధ చేయడానికి వెళ్ళినప్పుడు పగలంతా పని చేసేవారు, రాత్రియందు బోధించేవారు.

**మనిషి చేయలేనిది ఏమిటి**

అక్కడ గొడ్డళ్ళ శబ్దాలు, చెమటతో తడిచిన విద్యార్థుల ముఖాలు నేను చూడగల్గుతున్నాను. ఒక పెద్ద గావు కేక వినిపించింది, "ఒకడు దూలము నరుకుతున్నప్పుడు గొడ్డలి ఊడి నీటిలో పడిపోగా" (5ఎ వచనం). యిదేమి క్రొత్త విషయం కాదు (ద్వితీయోపదేశకాండము 19:4, 5 చూడు). వాస్తవానికి అది పెద్ద సమస్యేమి సృష్టించియుండకపోవచ్చు. నేను యౌవ్వన ప్రాయంలో ఉన్నప్పుడు కట్టెల కోసం చెట్లు నరుకుతుంటే గొడ్డలి ఆ కర్రనుండి దూరంగా పోయిపడుతుండేది. నేను మరలా దాన్ని వెతుక్కుని వచ్చి తగిలించేవాణ్ని, మరల నా పని నేను ప్రారంభించేవాణ్ని, ఈ ప్రస్తుత సందర్భంలో ఈ విద్యార్థులు నది దగ్గర్లో చెట్టు నరుకుచుండగా గొడ్డలి వూడి ఆ (మురికి) "యొర్దాను నదిలో పడింది" (2 రాజులు 6:5బి). వాడు వెంటనే ఎలీషాగారివైపు చూస్తూ, "అయ్యో నా యేలినవాడా, అది యెరవు తెచ్చినదని మొఱ్ఱపెట్టెను" (5సి వచనం).

యిది బహుశ నీకు పెద్ద సమస్య కాకపోయి యుండవచ్చు, మానవతా భావంతో ఈ పరిస్థితిని అర్థంచేసుకో! అతను ఆ సమయంలో పరుగెత్తి దగ్గరలో ఉన్న ఇనుప సామానుల షాపునొద్దకు వెళ్ళి కొని దానికి బదులుగా వాడుకోలేదు. ఇనుప పనిముట్లు ఆ దేశంలో బహు అరుదుగా దొరికేవి (1 సమూవేలు 13:22 చూడు), దొరికినా దాని ధర బహు ఎక్కువగా ఉండేదిది. ఒకవేళ గొడ్డలి అక్కడ బాగుగా దొరికివుండే స్వల్పమైనచో అతడు దానికోసం ప్రత్యేకంగా వెళ్ళి కొననవసరం లేదు. కాని అతడు దాని అరువు తెచ్చుకోవడం చూస్తున్నాడు కదా. యిక్కడ "అరువు తెచ్చుకోవడం" అనే మాటను *అడుక్కోవడం* అని తర్జుమా చేసారు. ఒకవేళ ఆ గొడ్డలిని తిరిగి యిచ్చేవరకు ఆ స్వంతదారుడ్ని సమయం యివ్వమని అడుక్కోవలసి వచ్చేది, మరి యిప్పుడు అసలు కనబడకుండానే పోయింది.

కొంత మంది ఈ రోజుల్లో అరువు తెచ్చుకోవడం (అప్పు చేయడం) అంటే అంతా

సులువుగా తీసుకుంటారు. కానీ మోషే ధర్మశాస్త్రము దాన్ని గొప్ప తప్పుగా ఎంచుతుంది. ఎవ్వరేదైనా అప్పు తీసికొనివస్తే ఆ వస్తువు గనుక పోతే దాన్ని తప్పక చెల్లించవలసి ఉంది (నిర్గమకాండము 22:14) – పాపం, ఈ బీద విద్యార్థి ఆ పని చేయలేక పోయాడు, అందువల్ల, "బానిసగా పనిచేసి ఆ అప్పును తీర్చాలనుకొన్నాడు"[4] "మూడు సార్లు నాలుగు సార్లు చేసిన దోషములనుబట్టి నేను తప్పకుండ దానిని శిక్షింతును; ఏలయనగా ద్రవ్యమునకై దాని జనులు నీతిమంతులను అమ్మివేయుదురు; పాదరక్షలకొరకై బీదవారిని అమ్మివేయుదురు" (ఆమోసు 2:6). దానివల్ల ఇశ్రాయేలీయులు పురజనులు అనగా దేవుడు లేనివారు ఒక చెప్పుల జతకూడ ఎంతో విలువ పెట్టికొనేవారు. ఈ యౌవ్వనస్తునికి ఇది నిజమైన, తీవ్రమైన సమస్యగా ఉంది. అందువల్ల ఈ యౌవనస్తుడు యిటువంటి పరిస్థితులలో ఎలీషాకు మొఱ్ఱ పెట్టాడు.

ఎలీషా, "అది ఎక్కడపడింది అని అడిగాడు" (2 రాజులు 6:6ఎ) కొన్నిసార్లు దేవుడు ప్రవక్తలకు అద్భుతమైన జ్ఞానాన్ని అనుగ్రహించేవాడు (5:25, 26; 6:8–12), కొన్నిసార్లు ఆయన అలా అనుగ్రహించలేదు (4:27). అనగా ఏ విషయం విశదం అవుతుందంటే మామూలు పద్ధతులువల్ల ఈ సమస్య పరిష్కారముకాదు, అందువల్లే ఎలీషా అది ఎక్కడ పడింది అని ఆయన భయకంపితుడైన విద్యార్థిని అడిగాడు.

అప్పుడు ఆ వ్యక్తి ఎలీషాకు అది పడ్డప్పుడు చెదరిన స్థలాన్ని చూపించాడు, "ఆ స్థలాన్ని [ఎలీషాకు] చూపించినప్పుడు అతడు ఒక చెట్టు కొమ్మను [దగ్గర ఉన్న చెట్టు] నరికి దాన్ని నదిలో వేసాడు" (6:6బి). అతను అలా వేయగానే గొప్ప అద్భుతం జరిగింది, వాక్యభాగము ఏమి చెప్పుచున్నదంటే ఆ గొడ్డలి "తేలెను" (6సి వచనం).

కొంతమంది అనుమానస్థులు ఈ సంఘటన గూర్చి, యొర్దాను తీరాన అద్భుతం గూర్చి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వారంటారు ఎలీషా ఆ కట్టె గొడ్డలి తీసికొని ఆ ఇనుప గొడ్డలి కొరకు "వెతికి" తీసాడు.[5] జీ. రావిన్‌సన్ యిలా అంటున్నాడు: "ఈ పరిశుద్ధ లేఖనాలు వ్రాసే రచయితలు ప్రతిదాన్ని ఎంతో అద్భుతంగా చిత్రించడానికి ప్రయత్నం చేస్తున్నారు."[6]

ప్రేరేపించబడిన రచయిత వాడిన భాష ఎంతో సరళంగా, స్పష్టంగా ఉన్నది: ఆ గట్టి ఇనుప ముక్క *తేలింది.* అది అచ్చం ఒక సీసా బిరడాలాగ నీటి మీద తేలింది! నేనొకసారి ఒక రాయి వెంట రాయి నదిలో వేశానే గాని ఒక్కటి కూడ తిరిగి నీళ్ళమీద తేలలేదు సుమా! నేను రెండు యినుప దండాల్ని నీటిలో వదిలాను గాని తిరిగి వాటి ఊసే లేదు. యిది ఒక యథార్థమైన అద్భుతం కాదు అంటూ అనుమానించవద్దు. యిది ఎంతో సామాన్యమైన నిరాడంబర సూచకక్రియ, ఎలాగైనా అది గొప్ప అద్భుతమే!

అతని అలవాటు ప్రకారం, ఎలీషా ఈ అద్భుత గ్రహీత పాల్గొనేటట్టు చేశాడు. ఆయన సేవకునితో, "దానిని పట్టుకొనుమని చెప్పగా" (7ఎ వచనం). ఈ విధంగా చేయడంవల్ల దీంట్లో ప్రకృతి సిద్ధ శక్తులేవి పనిచేయలేదని అతడు గ్రహించగలడు. ఆ విద్యార్థి ఈదుకొంటూ వెళ్ళి "తనచేయి చాచి దాన్ని పట్టుకున్నాడు" (7బి). తన కృతజ్ఞతలు ఎలీషాకు తెలియజేసి తిరిగి ఆ గొడ్డలి కఱ్ఱతో యిరికించి మరలా యథావిధిగా తన పనిలో నిమగ్నమైయుంటాడతను. కాని చెట్టు నరకడం ఆ నది ప్రక్కనే కాదుగాని – యిప్పుడు కొంత అవతలకు వెళ్ళి చెట్లు నరకడం ప్రారంభించియుంటాడు!

## ఈనాటి "స్వల్పమైన" సమస్యలు

కొన్నిసార్లు నీ సమస్యలు ఎంతో స్వల్పమైనవని దేవుని యొద్దకు తీసుకొని వెళ్ళగల్గే అంత పెద్దవి కావని నీవు భావించివుంటావు కదా? దేవుడు ఈ సృష్టి యావత్తు గురించి శ్రద్ధ తీసుకుంటున్నాడు. దేశాల, జాతీయ అంతర్జాతీయ సమస్యలను గురించి ఆలోచించవలసివుంది అని నీవనుకొనియుంటావు. అందువల్ల నీవు నీ చిన్న చిన్న సమస్యలను చిక్కులను ఆయనవద్దకు నేను "అంత చొరవగా తీసుకొని వెళ్ళడమెందుకు" అని అనుకొనివుంటావు. ఈ కథ ద్వారా మనం తెలుసుకున్నదేదో ఆలోచించారా, తన పిల్లలు దేని గురించైనా చింతిస్తున్నారంటే, దేవునికి అంతకన్నా చింతెక్కువ ఉంటుంది సుమా!

ఈ పాఠాన్ని నేను రాసేటప్పుడు నేను నా భార్య మా కుమార్తె ఆంగి, ఆమె భర్త డాన్ గారి యింట్లో కాలంగడుపుతున్నాం, ఈ మధ్యే వారు ఒక చిన్న బాబును దత్తత తీసుకున్నారు వాడి పేరు ఏలీయా. ఆ బుడ్డోడు తరచుగా ఏడుస్తుంటారు (పసి పిల్లలు ఏడుస్తారు గదండి). వాడికి ఆకలవుతుంటే ఏడుస్తున్నాడో, చెడ్డి తడిపి తీసేయమని ఏడుస్తున్నాడో, లేదా ఏదో ఏడవాలని ఏడుస్నున్నాడా? "అరేయ్ ఎందుకురా అంత చిన్న చిన్న విషయాలకు ఏడుస్తావ్" అంటూ వాళ్ళమ్మ నాన్న ఒకవేళ తిట్టినారేమో, వాళ్ళేమి అనలేదని నీకు తెలుసు, వాళ్ళు వెంటనే వాణ్ణి చంకనేసుకొని సముదాయిస్తు వాడికేమికావాలో చూచుకోరా, ఒకవేళ వాడికి కావలసిందేంటే, చిన్నదైనా "స్వల్పమైనదైనాసరే." "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే" (1 యోహాను 3:1ఎ).

మన చుట్టువున్న ప్రపంచాన్ని చూడండి. దేవుడు "పెద్ద పెద్ద" వాటిని గురించే కాదు చిన్న చిన్నవాటిని గూర్చి కూడ శ్రద్ధ చూపినాడు. ఒక చిన్న సీతాకోక చిలుక రెక్కలను అందంగా చిత్రించడంతోను, ఆకాశంలోని దేదీవ్యమానమైన నక్షత్రాన్ని గురించిన రూప నిర్మాణంలోను దేవుని శ్రద్ధ ఎంతవున్నదో గ్రహించాలి: కొంచెం ఆగి దాన్ని గురించి ఆలోచించాలి, నిజానికి ఏ సమస్యా దేవునికంత "పెద్ద"దేమీ కాదు. ప్రభువు యొక్క హస్త ప్రభావాన్ని మనం విశ్వమంతటిలో చూస్తున్నాము.[7] అవిశ్వాసి మీద విన్ను విరిగి మీదపడే అంత సమస్యలకంటే విశ్వాసి ఎదుర్కొనే అతి చిన్న స్వల్పమైన సమస్య అంటే దేవుని కంతపట్టింపు.

యితరులు దాన్ని "స్వల్పమైన" దంటూ కొట్టి పారేస్తుంటే మనమైతే *ప్రతిదాన్ని* ఆయన వద్దకు తేవాలంటు మనం ఒకదాని తర్వాత ఒకటి నేర్చుకుంటున్న పాఠాలను మనకు బోధిస్తున్నాయి. పౌలు యిలా అన్నాడు, "దేనినిగూర్చియు చింతపడకుడి గాని *ప్రతివిషయములోను* ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి" (ఫిలిప్పీయులకు 4:6; విస్తృతంగా వ్యాఖ్యానించబడింది). పేతురు కూడ యిలా అంటున్నాడు, "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత *యావత్తు* ఆయనమీద వేయుడి" (1 పేతురు 5:7; విస్తృతంగా వ్యాఖ్యానించబడింది).

## ముగింపు

నీవు గనుక దేవుని బిడ్డవైయుంటే నీకున్ను సమస్యలను "స్వల్పమైన" సమస్యలని కొట్టి పారవేయడు సుమా! "ఆయనను మనం ప్రేమించి, పరిపూర్తి నమ్మకం కనబర్చినట్టయితే ఆయన మన దీన ప్రార్థనలను ఆలకించి మన ప్రతి చిన్న అవసరతను తీర్చుతాడు."[8]

దేవునికి మన *ఆత్మీయ* సమస్యలపట్ల ఎంతో శ్రద్ధయున్నది, ఒకవేళ లోకస్తులు దాన్నేదో

చిన్న సమస్య అంటూ తక్కువ చేయనప్పటికీ. ఏదైనా ఆత్మీయ సమస్య నిన్ను కృంగదీస్తుంటే నీవు వెంటనే దేవుని దగ్గరకు పరుగెత్తి వెళ్ళాలని నేను నిన్ను బ్రతిమాలుచున్నాను. ఆయన నీ తగ్గింపును, పశ్చాత్తాప హృదయాన్ని చూచి నిన్ను లేవనెత్తుతాడు. ఒక బరువైన యినుప గొడ్డలినే తేలజేసినవాడు. నీ పాపాలను దూరంగా, అందని దూరంగా – "పారద్రోలలేడా" ఖచ్చితంగా నీకు సహాయం చేస్తాడు.

సూచనలు

[1]Robert C. Dentan, "Kings," *Layman's Bible Commentary,* vol. 7 (Richmond, Va.: John Knox Press, 1964), 83. [2]James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings,* James Burton Coffman Commentaries, The Historical Books, vol. 6 (Abilene, Tex.: A.C.U. Press, 1992), 77. [3]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary,* vol. 5, *1 & 2 Kings,* ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 119. Rawlinson cited Josephus *Wars* 4.8.3 and Strabo *Geography* 15.1.2.41. [4]J. Robert Vannoy, notes on 2 Kings, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 533. The same idea is suggested in J. H. Stek, "Elisha," in *The International Standard Bible Encyclopedia,* rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:71. [5]కొన్ని కొన్ని "వివరణలు" ఆ నీరు ఎంతో స్వచ్ఛంగా నిర్మలంగావున్నాయి. ఆ నీటిలో పడ్డ గొడ్డలి కళ్ళకు కనిపిస్తుంది. ఒకవేళ అదే నిజమైయుంటే ఆ విద్యార్థి తనకై తానే బయటకు లాక్కునేవాడు. యిక ఎలీషాతో పనేముంది. [6]Rawlinson, 120. [7]Adapted from J. G. B., *Short Meditations on Elisha* (New York: Loizeaux Brothers, n.d.), 39. [8]Elaine J. Fletcher, *Elisha, the Miracle Prophet* (Washington, DC: Review and Herald Publishing Association, 1960), 43.